# స్థానిక కళాకారులు, చేనేత కార్మికులు మరియు హస్తకళా ఉత్పత్తిదారులకు మద్దతునందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం చేసుకున్న ఫ్లిప్‌కార్ట్

- ఫ్లిప్‌కార్ట్ యొక్క సమర్థ్ కార్యక్రమంలో భాగంగా ఈ ఎంఓయు పై సంతకాలు చేశారు
- రాష్ట్రంలోని చేనేతకారులు మరియు హస్తకళాకారులు ఫ్లిప్‌కార్ట్ మార్కెట్‌ప్లేస్‌లో తమ స్టోర్‌లను ఏర్పాటుచేసేందుకు తోడ్పడనుంది.

విజయవాడ, జూలై 17,2020 ః భారతదేశంలో సుప్రసిద్ధ ఈ–కామర్స్ మార్కెట్ ప్లేస్ ఫ్లిప్‌కార్ట్, ఓ అవగాహన ఒప్పందాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి కార్పోరేషన్ (ఏపీఎస్ఎస్‌డీసీ) తో చేసుకుంది. రాష్ట్రంలోని కళాకారులు, చేనేతకారులు మరియు హస్తకళా నిపుణులను ఫ్లిప్‌కార్ట్‌పై తీసుకువచ్చేందుకు ఈ ఒప్పందం తోడ్పడనుంది.

ఈ భాగస్వామ్యంను ఫ్లిప్‌కార్ట్ సమర్థ్ కార్యక్రమం క్రింద చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాలకు చెందిన స్థానిక కళాకారులు, చేనేత కారులు, హస్తకళా నిపుణులు తమ హాల్ మార్క్ ఉత్పత్తులను భారతదేశ వ్యాప్తంగా వినియోగదారుల చెంతకు తీసుకువెళ్లేందుకు ఇది తోడ్పడుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంతో పాటుగా ఫ్లిప్ కార్ట్ గ్రూపు సంయుక్తంగా వారి వ్యాపారాలు మెరుగుపరిచే అవకాశాలను సృష్టించడంతో పాటుగా వాణిజ్యం సైతం సృష్టించి సమాజంలో నిమ్న వర్గాలకు చెందిన ఈ వర్గాలకు చేయూతనందించనుంది. తద్వారా మేడ్ ఇన్ ఇండియా ప్రయత్నాలకు మరింత చేయూతనందించింది.

కాల నిర్ధేశం కలిగిన ఇన్‌క్యుబేషన్ మద్దతును విస్తరించడం ద్వారా కళాకారులకు ప్రవేశ దశ అవరోధాలను తొలగించడానికి ఫ్లిప్‌కార్ట్ సమర్థ్ ప్రయత్నిస్తుంది. ఈ ప్రయోజనాలలో ఆన్‌బోర్డింగ్, ఉచిత కేటలాగింగ్, మార్కెటింగ్, ఎక్కౌంట్ మేనేజ్‌మెంట్, బిజినెస్ ఇన్‌సైట్స్ మరియు వేర్‌హౌసింగ్ మద్దతువంటివి ఉంటాయి.

ఈ అవగాహన ఒప్పందం గురించి డాక్టర్ అర్జా శ్రీకాంత్, ఐఆర్‌టీఎస్, ప్రభుత్వ స్పెషల్ సెక్రటరీ మరియు ఎండీ అండ్ సీఈవో– ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మాట్లాడుతూ ఫ్లిప్‌కార్ట్‌తో ఈ భాగస్వామ్యం కళాకారులందరికీ మరియు ఆంధ్రప్రదేశ్‌లోని మారుమూల ప్రాంతాలకు చెందిన ఎఫ్‌పీఓలకు క్లిష్టత లేని రీతిలో తమ ఉత్పత్తులను సంబంధిత మార్కెట్‌లకు అందించడం ద్వారా మార్కెటింగ్ చేసుకునేందుకు సహాయపడుతుందన్నారు.

‘‘ఆర్థికాభివృద్ధి పరంగా ఆంధ్రప్రదేశ్ ఎల్లప్పుడూ ముందుంటుంది మరియు ప్రస్తుతం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పరంగా చార్ట్స్‌లో అగ్రపథాన ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం చేసుకోవడం పట్ల మేము చాలా ఆనందంగా ఉన్నాం. ఈ భాగస్వామ్యంతో రాష్ట్రంలోని కళాకారులకు తమ ఉత్పత్తులను పారదర్శక వేదికపై విక్రయించే అవకాశం విస్తృతస్థాయి మార్కెట్ అవకాశాలతో కలుగుతుంది. దేశీయంగా అభివృద్ధి చేసిన వేదికగా, ఓ దశాబ్ద కాలంగా, మేము స్థానికీకరించిన వేదికగా భారతీయ ఎంఎస్ఎంఈలు మరియు వినియోగదారులను అర్థం చేసుకున్నాం. ఇది రెండు కమ్యూనిటీలు ఎదుర్కొంటున్న మార్కెట్ ప్రాప్యత ఖాళీలను సమర్థవంతంగా పూరించే వేదికగా నిలిచేందుకు మాకు అనుమతినిస్తుంది. సాంకేతికత అనేది ఉత్ప్రేరకంగా పనిచేసినప్పటికీ, ఈ తరహా పర్యావరణ భాగస్వామ్యాలు ఈ-కామర్స్‌కు అసలైన విలువను తీసుకువస్తుందని మేము నమ్ముతున్నాం. ఫ్లిప్‌కార్ట్ సమర్థ్ స్థిరంగా నిరుపేద సమాజానికి సామాజిక మరియు భౌగోళిక అవరోధాలను అధిగమించేందుకు మరియు సాధారణ ఆర్థిక వ్యవస్థలోకి తీసుకువచ్చేందుకు సహాయపడుతుంది’’ అని రజ్నీష్ కుమార్, చీఫ్ కార్పొరేట్ ఎఫైర్స్ ఆఫీసర్, ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ అన్నారు.

ప్రారంభమై సంవత్సరం అయిన నాటికి ఫ్లిప్‌కార్ట్ సమర్థ్ అత్యంత సమర్థవంతమైన పాత్రను దేశంలోని గ్రామీణ మరియు నిరుపేద సమాజపు సామర్థ్య నిర్మాణంలో పోషించింది. నేడు భారతదేశవ్యాప్తంగా 5 లక్షల మందికి పైగా ఆర్టిషియన్లు, చేనేత కారులు, సూక్ష్మ వ్యాపార సంస్థల జీవనోపాధికి మద్దతునందిస్తుంది. ఫ్లిప్‌కార్ట్ సమర్థ్, సుప్రసిద్ధ ఎన్‌జీవోలు, ప్రభుత్వ సంస్థలు మరియు జీవనోపాధి సంస్థలతో కలిసి పనిచేయడంతో పాటుగా భారీ సంఖ్యలో గ్రామీణ వ్యవస్థాపకులను చేరుకుంటుంది. మరీముఖ్యంగా మహిళా ఆధారిత వ్యాపార సంస్థలు, వికలాంగులైన వ్యాపారవేత్తలు, కళాకారులు మరియు చేనేత కారులపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. వీరిలో చాలామంది మూలధన ప్రాప్తి లేకపోవడం, మౌలిక వసతులు లేకపోవడం మరియు తగినంతగా శిక్షణ లేకపోవడం వంటి సమస్యలతో బాధపడుతున్నారు. ఫ్లిప్‌కార్ట్ ఈ సమస్యలను గుర్తించడంతో పాటుగా ఈ గ్రూప్‌ల ఆకాంక్షలను అంచనా వేసింది మరియు ఫ్లిప్‌కార్ట్ సమర్థ్‌కు రూపకల్పన చేసి వారి సమస్యలు తీర్చడంతో పాటుగా వారు అతి సులభంగా ఆన్‌లైన్‌లో విక్రయించేందుకు జాబితాను చేస్తుంది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధి , వ్యవస్థాపకత మరియు ఆవిష్కరణ శాఖ (డీఎస్‌డీఈఐ)ను ఏర్పాటుచేయడం ద్వారా అన్ని శాఖల యొక్క నైపుణ్య ప్రయత్నాలను సమన్వయం చేస్తుంది. ఈ శాఖ కింద ఏపీఎస్ఎస్‌డీసీని ఏర్పాటుచేశారు. దీనిలో నేడు 16 లక్షల మందికి పైగా విద్యార్థులు నమోదుచేసుకున్నారు మరియు 9 లక్షల మందికి పైగా యువ ప్రొఫెషనల్స్‌కు నైపుణ్యం అందించడంతో పాటుగా వారికి ఉపాధిని సైతం అందించారు.

**About the Flipkart Group**

The Flipkart Group is one of India’s leading digital commerce entities and includes group companies Flipkart, Myntra, and PhonePe. Started in 2007, Flipkart has enabled millions of consumers, sellers, merchants and small businesses to be a part of India’s e-commerce revolution, with a registered customer base of over 200 million, offering over 150 million products across 80+ categories. Our efforts to democratize e-commerce in India, drive access and affordability, delight customers, create lakhs of jobs in the ecosystem and empower generations of entrepreneurs and MSMEs has driven us to innovate on many industry firsts. Flipkart is known for pioneering services such as Cash on Delivery, No Cost EMI and easy returns – customer-centric innovations that have made online shopping more accessible and affordable for millions of Indians. Together with Myntra, which holds a prominent position in the online fashion market, and PhonePe, India’s fastest growing digital payments platform, the Flipkart Group is steering the transformation of commerce in India through technology.

**For more information, please contact media@flipkart.com.**